Reg. No. 1118. విడిపత్రిక 1 అణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Friday, 15-10-1943 No. 164

భారత ఆహారసమస్య

కామన్సుసభలో చర్చకు అవకాశము

ప్రధాని చర్చిలు ప్రకటన

లండన్, అక్టోబరు 14:— భారతదేశంలో ఆహారసమస్యనుగురించి కామన్సుసభవారు చర్చించటానికి త్వరలో అవకాశం కల్పించబడునా అని కార్మికసభ్యులు ఆర్థర్ గ్రీన్‌వుడ్‌గారడుగగా ప్రధాని చర్చిలుగారు సమాధానంచెబుతూ, ఈ సమావేశంలో చర్చించవలసిన విషయాలు చాలావున్నవనీ, అందుచేత దీనితరువాత జరిగే సమావేశంలో భారత ఆహారసమస్య చర్చించటానికి అనుకూలంగా వుంటుందనీ చెప్పుతూ ఈ కిందిమాటలుకూడా చెప్పారు. "క్షామ నివారణకు చేయదగిన ప్రయత్నాలన్నీ జరుగుతూనే వున్నవి. కాని ఈ ప్రయత్నాలన్నీ అనుష్ఠానంలోకి రావడానికి కొంతకాలం పట్టుతుంది. ఐనా, సభవారి అభిప్రాయం మన్నించటానికి ప్రభుత్వంవారు సాధ్యమైనంతవరకు ప్రయత్నిస్తారు."

గ్రీన్‌వుడు:-"ఈ విషయం చాలా ముఖ్యమైందని అవసరమైన విషయమని నాతలంపు అందుచేత ఇలాంటి ప్రధాన సమస్యపై తర్చను మరొక సమావేశానికి వాయిదావేసి కాలహరణం చేయటం మంచిదికాదు."

చర్చిలు:-ఈ సమావేశం ముగిసేలోపల ఒకరోజు ఇందుకుగాను ఏర్పాటు చేయటానికి ప్రయత్నం చేస్తాను.

బెంగాలులో ఆకలి చావులు

సోషల్ సేన్‌గారి ప్రశ్నకు సమాధానం కలుగుతూ భారతదేశపరిస్థితుల్లో దేశంలో నిలవవుండే ఆహారధాన్యాలను యావత్తూ ప్రభుత్వంవారు వశమొనరించుకోవడంసాధ్యం కాని పని అనిన్నీ, సైన్యానికిగాను ప్రత్యేకించబడిన నిలవధాన్యంలో కొంతమట్టు కిందివరకే విడుదల చేయబడినదనీ ఎమెరీగారు అన్నారు.

కలకత్తానగరంతో కూడా కలిసి బెంగాలులో సంతృప్తిమీద వారానికి బియ్యమందిమరణిస్తున్నట్టు తనకు తెలిసిందనీ, ఈసంఖ్య బహుశా ఇంతకంటె హెచ్చుగావున్నా వుండవచ్చుననీ ఎమెరీగారు చెప్పారు.

జపానువారు భారతదేశానికి ఆహారం సరఫరా చేస్తామని రేడియోద్వారా ప్రకటిస్తున్న సంగతినిగురించి ఎమెరీగారు బదులు చెబుతూ ఈ ప్రకటనలు కేవలం ప్రచారంకోసం చేయబడుతున్నవనీ, అందుచేత వీటిని గురించి వివరాలు తెలపటానికి సిద్ధంగాలేమనీ అన్నారు

కలకత్తాలో క్షుద్బాధితులు

కలకత్తా, అక్టోబరు 14:— కలకత్తాలోను, పరిసరములలోను యీవారాళ అన్ని ఆసుపత్రులలో 215 మంది క్షుద్బాధితులు చేర్చబడిరి. 83 మంది చనిపోయిరి. 74 మంది వదలివేయబడిరి.

భారత సమస్యా పరిష్కారం

దేశనాయకుల వైఖరిపై ఆధారపడియుండును

కామన్సులో అమెరి ప్రకటన

లండను, అక్టోబరు 14:— భారత సమస్యలను గురించి, ప్రధానంగా ఆహార విషయాలను గురించి ఇండియా మంత్రి ఎమెరీగారు నేడు కామన్సులో కొన్ని ప్రశ్నలకు జవాబులిచ్చారు.

భారతదేశంలోవుండే క్రైస్తవ మిషనరీలు తెలియజేసిన సంగతులనుబట్టి వుల్వర్‌హాంప్టను ప్రూస్‌బరీల్లాల మెథడిస్టు చర్చివారు ఎమెరీగారి కందజేసిన తీర్మానం విషయమై బదులుచెబుతూ ఎమెరీగారిలా అన్నారు. "ఆ తీర్మానాన్ని నేను గమనించాను. వివిధసంఘాల మధ్య సామరస్యం కుదర్చటానికి నూతన రాజప్రతినిధి శాయశక్తులా ప్రయత్నం చేస్తాడు.. అయితే, ముఖ్యంగా భారత రాజకీయ నాయకుల వైఖరిమీదనే భారతరాజకీయ సమస్యా పరిష్కారం ఆధారపడుతుంది."

గాంధిజీ ఉత్తరప్రత్యుత్తరాలు

1942 ఆగస్టు 8 తేది తీర్మానాన్ని గురించి గాంధి గారివద్దనుండి గాని, తక్కిన కాంగ్రెసు నాయకులవద్దనుండి గాని రాజప్రతినిధికి, లేదా మాక్సువెలుగారికి, లేక భారత ప్రభుత్వంవారికి ఏవైనా ఉత్తరం చేరిందా, ప్రస్తుతపరిస్థితుల్లో శాసనోల్లంఘనం తలపెట్టబోమని అందేమైనా సూచనవున్నదా అని సోరన్ సేన్‌గారు అడిగారు.

ఎమెరీగారిలా సమాధానం చెప్పారు:— "గాంధిగారు పన్య సించింది మొదలు వారితో జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను గురించి, గత జూలైమాసం 19 తేదీ నేనిచ్చిన సమాధానం తప్ప కొత్తగా చెప్పవలసిందేమీలేదు. డిటెన్షనులో వున్న తక్కిన కాంగ్రెసు నాయకులకు కూడా ఇదే వర్తిస్తుంది. ప్రశ్నయొక్క రెండవ భాగాన్ని గురించి, నిర్బంధంలో వున్న నాయకులెవ్వరితోనుండిగాని అలాంటి సూచన ఏదీ రానేలేదు.

జూలై 19 న ఎమెరీగారు గాంధిగారి వద్దనుండి ఎన్ని వుత్తరాలు వచ్చిందీ, వాటి వివరమేమైనదీ తాను తెలుప వీలులేదన్నారు.

క్షామనిధికి బొంబాయిలో లక్షకుపైగా వసూలైంది

గుంటూరు, అక్టోబరు 18:— శ్రీయుత తంగిరాల రాధాకృష్ణయ్య, వకీలు నిన్నసాయంకాలము, గుంటూరుకు బొంబాయినుండి విచ్చేసిరి. వీరు దేశభక్త కొండావెంకటప్పయ్య పంతులుగారితో "రాయలసీమ క్షామనిధి"కి డబ్బువసూలుచేయుటకు బొంబాయివెళ్లియుండిరి. మా విలేఖరి ప్రశ్నింపగా శ్రీయుత కొండా వెంకటప్పయ్య పంతులు,బొంబాయిలో యింకను 20 రోజులుండ వచ్చుననియు, యిప్పటివరకు "ఒక లక్ష"పైగా క్షామనిధికి వసూలైనదని రాధాకృష్ణయ్యగారు చెప్పిరి

Reg. No. 1118.

Telegrams : "MAYERDRUG"

వీకు కావలసిన వస్తువులన్ని మావద్ద కనుగొనుడు

టెలిఫోను : 3757.

మేయర్ అండ్ కో.,

టోకు, చిల్లర కెమిస్టులు, డ్రగ్గిస్టులు,

16, అయ్యాపిళ్లెవీధి,

పో. బా. నెం. 504, పార్కుటౌన్, మద్రాసు.

రసాయనములు, డ్రగ్గు, పేటెంటుమందులు, శస్త్రచికిత్సాపరికరములు, హాస్పిటల్, ఏ. ఆర్. పి. సామానులు, యింక అనేక యితర వస్తువులను గవర్నమెంటు ఆస్పత్రులు, లోకల్ ఫండ్సు, మ్యునిసిపాలిటీలు, రైల్వేలు మిషన్లు, సంస్థానములు, ధర్మసంస్థలు మొదలైనవారందరికి సప్లయిదార్లు.

ఆర్డరులు శీఘ్రముగా నెరవేర్చుట, సమర్థనీయమైన పనితనము, ఖాతాదారులకు తృప్తిపరచుట మా లక్ష్యములు.

రెక్రూటుమెంటు

బెంగుళూరు, ఎక్స్ట్రా అసిస్టెంటు టెక్నికల్ రెక్రూటింగు ఆఫీసరుగారు

1. రాయల్ ఇండియన్ నేవీ. 2. ఇండియన్ ఆర్మీ. 3. ఇండియన్ ఎయిర్ ఫోర్సు

లలో రెక్రూటుమెంటుకు అభ్యర్థులను స్వయముగావచ్చి సెలెక్టు చేసికొనుటకుగాను దిగువ తెలిపిన పట్టణములకు ఆయా తేదీలలో విచ్చేయుదురు. ప్రవేశించినతోడనే మంచి జీతముతోపాటు భోజనము, దుస్తులు, వసతి ఉచితముగా యివ్వబడును. అభ్యర్థులు, తమ విద్యా తదితర యోగ్యతాపత్రములతో హాజరుకావలెను.

పట్టణాలు	సందర్శించు స్థలములు	తేదీలు
నంద్యాల	"మిషన్ కాంపౌండు"	అక్టోబరు 18 (మధ్యాహ్నం) 19 & 20 (ఉదయము)
కంభం	ట్రావెలర్సు బంగాళా	అక్టోబరు 21
బళ్లారి	డిటో.	అక్టోబరు 23, 24, 25 (ఉదయము)
అనంతపురం	సబ్జియు.డి. రెస్టుక్వార్టర్లు (రైల్వేస్టేషనువద్ద)	అక్టోబరు 26, & 27 (ఉదయము)

రష్యను సేనలు కీవుపరిసరాలను ప్రవేశించాయి

శత్రువ్యతిఘటన దుర్బలమగుచున్నది

మాస్కో, అక్టోబరు 14:— రష్యను అగ్రదళాలు అవుడీ, యుక్రేన్ రాజధానియగు, కీవ్‌నగర పరిసరాలనుప్రవేశించాయి. కీవునగరం కొరకు అత్యంత భీషణమైన పోరాటం ప్రారంభం అగుచున్నది. కీవునకు ఉత్తరానా దక్షిణానా కూడ జర్మను సేనలు తీవ్రంగాప్రతిఘటిస్తూనే వున్నాయి. కాని రష్యను బలాలు పైపైకి తోసుకు వస్తూ వెనుకకు నెట్టివేయుచున్నవి. జర్మనులు చేతికందిన ప్రతి విమానాన్ని ఉపయోగిస్తున్నారు. కాని రష్యను విమానాలు మందిర అవి ఏర్పాత్రం ఆగలేకపోతున్నాయి. కఠోరమైన రష్యను"టాంకు"ల పురోగమనంవలన జర్మను తిరుగుదాడులు క్రమంగా దుర్బలమై తగ్గిపోతున్నాయి. కీవు నుండి తప్పించుకొనివచ్చిన ప్రజలవలన జర్మను లానగరంలో పెద్ద భవనాలను "డైనమైటు" పెట్టి కూల్చివేస్తున్నారని తెలుస్తున్నది.

జర్మనుల ప్రతిఘటన

కీవునగరాన్ని ఖాళీచేసేవరకు రష్యను సైనికప్రవాహాన్ని నిలపియుంచడానికి జర్మనులు కొత్తసేనల దెచ్చి, రణరంగంలో దింపుతున్నారు. కీవునగరాన్నించి పడమటకు పోయే ప్రతిరోడ్డూ నగరాన్ని ఖాళీ చేస్తున్న జర్మనులు రీలతో క్రిక్కిరిసియున్నవి.

డినీపరునదివద్ద యుద్ధం

డినీపరునది పడమటితీరాన పది పంజాబు ప్రదేశాలలో రష్యను సేనలు సైనిక కేంద్రాల నేర్పరచుకొని బలపరుచుకున్నారు. అచటినుండివచ్చి పైబడుచున్న రష్యను వాహినుల నిరోధించుట కే ప్రాంతమున తిరుగుదాడి సాగింపవలెనో తెలియక జర్మను సేనానులు తికమకపడుచున్నారు.

డినీపరునదీరంగము పొడుగునా గూడ జర్మనులస్థితి అనుక్షణం క్లిష్టమగుచున్నది.

మెలిటోపోల్ నగరవీధులలో ఉభయ పక్షాలవారు ఇంకను పోరాటాలు దారుణంగానే సాగుచున్నాయి. జర్మనులు ఒకదాని తరువాత నొకటిగా వీలైన ప్రతివీధిలోనూ, ప్రతి యింటి యందూ నిలచి పోరాడుచున్నారు.

సోవియటుసేనలు-గోమెలంప్రవేశం

గోమెలు నగరద్వారముల ప్రవేశించితిమని సోవియటు సైనికాధికారులు నేడు ప్రకటించిరి. కొన్ని రోజులుగా గోమెల్ నగరంపై ఆకాశమంతయు నగరమునందలి అగ్నిజ్వాలలతో నిండియున్నది. జర్మనులు ప్రతివీధిని, ప్రతి యింటినికూడ పూర్తిగా భస్మీపటలంచేసిగాని వదలిపెట్టటంలేదు.

రష్యానుండి స్పెయిను సైనికుల ఉపసంహారణ

బ్రిటను స్పెయిను మిత్రత్వానికి ఆటంకం తొలగెను

లిస్బన్, అక్టోబరు 13:— రష్యారంగంలో 1941 జూలైనుండి రష్యనులతో పోరాడుచుండిన స్పానిష్ ఐచ్ఛిక సైనికదళము ఆ రంగంనుండి ఉపసంహరింపబడెననియు, అది మళ్లీ రష్యాకు వెళ్లదనియు యిక్కడ అందిన అధికారవార్తలు తెలుపుచున్నవి.

లండనులో అభిప్రాయం

స్పానిష్ డివిజను రష్యారంగంనుండి ఉపసంహరింపబడినట్లు లిస్బనునుండి అందిన వార్త వెనుక సెప్టెంబరు 22 వ తేదీని బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెన్‌గారు కామన్సుసభలో చేసిన ప్రకటనను జ్ఞప్తికి తెస్తున్నది.

స్పానిష్ డివిజను రష్యాలో ఉండేవరకు స్పెయిను బ్రిటను దేశాల అవ్యాజమైన సంబంధములకు ఆటంకముగా నుండగలదని సర్. సామ్యూయుహోరుగారు జనరలు ఫ్రాంకోగారికి చెప్పారని ఈడెనుగారు తెలిపియుండిరి.

పోర్చుగలు తాటస్థ్యం

లిస్బను అక్టోబరు 12:— పోర్చుగలు ప్రధానియం. సాలాజార్‌గారు ఒప్పందమును ప్రకటిస్తూ పోర్చుగలు తటస్థంగానే ఉండటానికి సంకల్పించి యున్నదనిరి.

భారత ఐక్యత

సంస్థానాధీశులహక్కులు-బాధ్యతలు

నరేంద్రమండలిలో రాజప్రతినిధి ప్రసంగం

న్యూఢిల్లీ, అక్టోబరు 13:— రాజప్రతినిధి లిన్‌లిత్‌గో ప్రభువు నరేంద్రమండలిసభలో ఆఖరుసారి ఉపన్యాసము గావించుచు ఫెడరల్ విధానమునందు తనకుగల అచంచల విశ్వాసమును ప్రకటించిరి. అవసరమగు కొన్నియేర్పాట్లకు లోబడి ఈ ఫెడరల్ ఆశయము సిద్ధించుచో భారతదేశ ఐక్యతకును, భారతదేశ భవిష్యత్ రాజ్యాంగాభివృద్ధికిని సాధనభూత మగునని ఆయనచెప్పెను.

ఐక్యత

ఇంకను రాజప్రతినిధి యిట్లు చెప్పెను:— ప్రస్తుత ప్రపంచపరిస్థితులలో మనమందరము ఏకమై ఒక్కటివలె నుండు టెంత ముఖ్యమో నేను వేరుగా చెప్పనవసరము లేదు. ప్రస్తుత పరిస్థితులలో వివిధదేశములు ఎంత పెద్దవైనను సరే, ఎట్టి ప్రభుత్వవిధానము కలవైనను సరే, ఎట్టి ఆదాయ వసతులు కలవైనను సరే, ప్రత్యేకప్రత్యేకముగా నుండజాలవు. అన్నిటికిని మాతృకయగు ఒక ప్రభుత్వములో భాగములుగా నుండవలెను. ఒండొంటిని బంధించు సూత్రములు చాల సన్నవై యుండవచ్చును. కాని బంధములుసూత్రముండును. వానికిబలము, ప్రాముఖ్యము లేదని చెప్పవీలులేదు ఈ సిద్ధాంతము ఐరోపా యంతటి పెద్దఖండమునకు వర్తించుచో భారతదేశమునకు గూడ వర్తించుననుట తథ్యము. భారత సంస్థానములకు గూడ యిది వర్తించును. ఈ ఐక్యత భారతసంస్థానముల పురోభివృద్ధికి కారణభూతమగును. సంస్థానములు భారతదేశ భవిష్యదభివృద్ధికి చాలా తోడ్పడ వీలగును. ఏ విధముగా తోడ్పడ వీలగునో ఈ నాడు మనము నిర్ణయింపవలసియున్నది.

సంస్థానముల బాధ్యత

ఇటీవల అంతర్జాతీయ వ్యవహారములలో గొప్ప పరివర్తనలు, గొప్పమార్పులు కలిగెను. నూతనభావములు, నూతనశక్తులు ప్రపంచమున ప్రబలియున్నవి. ఈ విషయములన్నిటిని మనము పరిశీలించి సమయోచితముగా వ్యవహరింపవలసియున్నది. సంస్థానములను రక్షించు బాధ్యత సార్వభౌముని పై నున్నప్పుడు, ఏది రక్షింపబడవలెనో అది రక్షణయోగ్యమైనదని రూఢిచేసికొను బాధ్యతగూడ సార్వభౌముని పైనున్నది. ఈ విషయమును మీ రెవ్వరు సందేహింపరని తలతును. ఈ ముఖ్యసిద్ధాంతమును మీ రందరు అంగీకరించుచుండుట నాకు సంతోషము కలిగించుచున్నది. ఈ భారమునకు ఆధారభూతమైన సిద్ధాంతములను అమలుచేయుటకు నేను నాపరిపాలనా కాలములో సర్వవిధముల ప్రయత్నించితిని. ఇట్టిప్రయత్నములను యేమాత్రము సడలించినను నా విధికి తప్పినవాడను మాత్రమే గాక, సంస్థానాధిపతులకు గొప్ప అపచారము గూడ చేసియుండెడివాడను.

చిన్న సంస్థానములను ఏకము చేయు స్కీము

స్వతంత్రంగా పరిపాలనావిధానమును నిర్వహింపజాలని చిన్నచిన్న సంస్థానములు కలపి పొట్టమను పరిపాలనావిధానము నేర్పరుచుకొనుటకు సంస్థానముల వారితో సమాలోచనలు జరుగుచుండెనని గత సంవత్సరము ఈ సభలో నుపన్యసించినప్పుడు చెప్పియుంటిని. ఈ సమాలోచనల వల్ల ప్రోత్సాహకరములగు ఫలితములు కలిగినవి. కొన్ని చిక్కులు గూడ కలిగెను. నా తరువాత రాజప్రతినిధిగా వచ్చునతడు మరల ఈ చర్చలను ప్రారంభించి, ఒక కార్యవిధానము నవలంబింప వీలగుటకుగాను నా సలహాదారులు ఈ చిక్కులను, ఈ సమాలోచనలవల్ల కలిగిన అభివృద్ధిని విచారింపగలరు. జాగీర్దారులయొక్కయు, రాహురుదార్లయొక్కయు ఆదాయపరములు పరిమితమై యున్నవి. ఈ కారణముచేత వారు స్వతంత్రులుగా నుండ వీలులేదు. వీరు స్వతంత్రులుగా నుండుచో ఆ ప్రాంతములలో నివసించువారికి హానికలుగును. ఈ విషయమును నేను స్పష్టము చేయగోరుచున్నాను. సంస్థానాదాయమునందు సంస్థానాధిపతికిని, ఆతని కుటుంబమునకును చెందవలసిన మొత్తము విషయమై నా పరిపాలనా కాలములో తుదినిర్ణయము చేయవీలుకానందుకు చింతించుచున్నాను. భారతదేశములో మాత్రమే గాక, విదేశములలో సైతము ప్రజలు విమర్శనా పూర్వకమగు శ్రద్ధగైకొనుచున్న ఈ విషయమున త్వరలో నిర్ణయము జరుగునని ఆశించుచున్నాను.

వేవెలుగంగూలి సమావేశం

భారతదేశపు క్షామముగూర్చి చర్చ

లండన్, అక్టోబరు 10:—వేవెలు ప్రభువు ఇండియాకు బయల్దేరుటకు ముందు నిన్నటిరోజున డా॥ గంగూలీగారికి దర్శనమిచ్చి మాట్లాడారు. భారతదేశపు క్షామము గూర్చియు దాని కారణములగూర్చియు చర్చించిరి. బర్మానుండి దిగుమతులు లేకపోవుటయు, వర్తకులు సరకును దాచిపెట్టుకొనుటయు ఆహారపదార్థముల కొరతకు కారణమని గంగూలీగారు విశదపరచిరి. గంగూలీగారి అభిప్రాయాలను వేవెలుగారు సావధానముగా విని వాటిని వ్రాసుకొన్నారు.

ఇండియాలో క్షామమునకు కారణాలను డా॥ గంగూలీగారివాళ్ళ స్వరాజ్యభవనమున పత్రికావ్రతినిధులసభలో వివరించిరి. ఈ పరిస్థితులకు బాధ్యత కేంద్రప్రభుత్వంమీద నున్నదనియు, భారతదేశములో ఏయేచోట్లలో ఆహారపదార్థములు తగ్గి క్షామ పరిస్థితులు ఏర్పడియున్నదో 6 స్థలాలకు ఆహారసప్లయి చేసేఅధికారము కేంద్రప్రభుత్వానికే యున్నదనియు క్షామబాధ తగ్గించుటకు వారే పూనుకోవాలనియు తెలిపిరి

సంపాదకుల స్థాయిసంఘసభ వాయిదా

మదరాసు, అక్టోబరు 14:— ఆసేన మండిసభ్యుల కోరికపైని అక్టోబరు 20 తేదీ న్యూఢిల్లీ హిందూస్థాన్ టైమ్సు కార్యాలయంలో జరగవలసిన అఖిలభారత పత్రికా సంపాదకుల స్థాయిసంఘసభ నవంబరు 4 వ తేదికి వాయిదా వేయబడిందని అధ్యక్షులు తెలియజేస్తున్నారు.

జయకరుగారి మద్రాసు ప్రయాణం ఆగిపోయింది

బొంబై, అక్టోబరు 14:—మదరాసు ఆంధ్ర మహాసభలో కీ. తే. డాక్టరు రాఘవేంద్రరావుగారి చిత్రపటం బహిర్గత మొనరించేందుకుగాను ఈ నెల 17 వ తేది మద్రాసు రావలసివున్న డాక్టరు యం. ఆర్. జయకరుగారికి ఇన్‌ఫ్లుయంజా జ్వరం తగలటంచేత డాక్టరుల సలహాపైని జయకరుగారు మద్రాసు ప్రయాణం విరమించుకున్నారు.

రాబాలులోవైతట్యగ్రమైనబాడి

లండను, అక్టోబరు 13:—రాబాలులో జపానువారి వైమానిక స్థావరమును మిత్రవిమానాలు యీవాళ మధ్యాహ్నం కడుఉగ్రముగా బాంబుచేసెను.

వెయ్యిపౌనుల బాంబులు ఒకశతుజలాంతర్గామిని ఒక డిస్ట్రాయరును 7 వేల టన్నుల వర్తకనావను తీవ్రముగా నష్టపరచెను. మొత్తంమీద 350 టన్నుల బాంబులు, 250000 తోటాలు కాల్చివేయబడెను శత్రువిమానాశ్రయములకు రేవులకు యితర లక్ష్యాలకు విశేషనష్టం కలుగజేయబడెను. ఇంత తీవ్రత మాహాతం యింతకు పూర్వం శత్రువు అనుభవించలేదు. ఊదాడి నడిరి విరుగగొట్టేరిగా నుండెనని మాక్ ఆర్థరు వర్ణించెను. 100 శత్రువిమానాలు ధ్వంసమయ్యెను. 51 తీవ్రముగా పాడయ్యెను. 40 శత్రుపోరాట విమానాలలో 26 నాశమయ్యెను.

మూడు డిస్ట్రాయర్లు 4 వర్తకనావలు మునిగబడెను. ఈ స్థానరములో 177 శత్రువిమానాలు నష్టమయ్యెను. 113 చిన్న నావలు కూడా నష్టమయ్యెను. మొత్తంమీద అన్ని చోట్లలో యీ దినం 199 శత్రువిమానాలు నష్టమగుచదెను.

కొలంబంగారా ప్రాంతమంతా మిత్రబలమే ఎక్కువగా నున్నది. శత్రువు నిలిచి పోరాడటానికి వెనుదీయుచున్నాడు.

బెజవాడబిగ్గం మిల్లులపనివారి తగాదా పరిష్కారం

బెజవాడ, అక్టోబరు 13:— కృష్ణాజిల్లా కలెక్టరు జోక్యం కలుగజేసికొన్నందువలన బెజవాడ బియ్యం మిల్లులపనివారలు సమ్మెమాని రేపు పనిలో చేరుటకు వీలుపడినట్లు యజమానులకు పనివారికి ఉభయులకు అంగీకృతమైన పరిష్కారమును వారు గావించిరి. బెజవాడలో యుండే 15 మిల్లులలో 11 మిల్లుల పనివారు సుమారు 600 మంది తమ అధికారులతో కలిగిన తగాదావల్ల సెప్టెంబరు 12 వ తేదీనుండి పనిమాని యుండిరి.

మిత్రసేనలు వాల్టర్నో నదిదాటెను

గార్డియా మిత్రసేనల వశమైనది

అల్జీర్సు, అక్టోబరు 14:—మిత్ర సేనలు టాంకులతోసహా వాల్టర్నోనదిని దాటెను. కాపువారు తూర్పువైపునను పడమటివైపునను మిత్రసేనలు చేరియున్నవి.

బెనెవెంటోకు యీశాన్యంగా 15 మైళ్లలో నున్న గార్డియా మిత్రసేనల వశమైనది.

అమెరికనుసేన వాల్టర్నో నదిని యీదుకొని దాటిపోవుచున్నవి.

గిల్డోనీ బ్రిటిషుసేనల వశమైనది

రిసియాకు యీశాన్యంగా ఉన్న గిల్డోనీ అను పట్టణమును బ్రిటిష్ అష్టమసైన్యం ఆక్రమించెను.

మిత్రసేనలు వించియాటూరోకు మరింత సమీపించుచున్నది.

వాల్టర్నోవద్ద యుద్ధం భీకరంగా జరుగుచున్నది.

రోములో క్షామం

స్టాకహోం, అక్టోబరు 14:— స్వీడెనులోని ఒక పత్రికకు ఇటలీ సరిహద్దులందున్న విలేఖరి యిట్లు వ్రాసెను:—

రోమునగరంలో కరవు వ్యాపించింది. దుకాణాలు అన్ని మూయబడెను. నగరంలో ఉండే జర్మనుపౌరులందరూ వెళ్లిపోయినారు. కొలది జర్మనుసోల్జర్లు మాత్రం ఉన్నారు. పట్టికుభవనముల వద్ద వారు పహరా ఉన్నారు. ఇటాలియనులు అరెస్టుచేయబడి నిర్బంధవిధిగా ఫ్యాక్టరీలలో పనిచేయుటకై మరింత ఉత్తరంగా ఉన్న ప్రాంతాలకు పంపివేయబడుచున్నారు. నగరంలో మందులుఔషధాలు లేవు. అచటి యీదులు ఒక్కొక్కడు 50 కిలోగ్రాముల ఎత్తు బంగారం కప్పంగా చెల్లించవలెనని విధింపబడెను.

ఇటాలియను అధికార్లు ఉత్తర ఇటాలీకి పోయి అచట మన్సులోనీ ప్రభుత్వవర్గమును చేరుటకు నిరాకరించి రోమునుంచి కదలిపోవుటలేదు. మిత్రసేనల రాకకై నిరీక్షిస్తున్నారు.

ఇటలీలోని జర్మను సేనాధిపతియగు మార్షలు కెస్సెలరింగుగారు బర్లిను నగరమునకు పిలిపించబడిరని స్విజర్లాండులోని పత్రిక లన్నియు నేడొకవార్త ప్రకటించెను.

మదరాసు - వరదలు

సహాయ సంఘస్థాపన

మదరాసులో వరదలవలన నష్టపోయిన వారికి సహాయంచేయుటకు ఒక ఉపసంఘం నిన్న సాయంకాలం బహిరంగసభలో నియమింపబడెను. కె. భాష్యంగారి అధ్యక్షతను మహాజనసభా మందిరమున యీ సభ జరిగెను. ప్రజలకు సహాయంచేసి కష్టం తొలగించే ప్రధానబాధ్యత ప్రభుత్వంవారిదే అయినా యీ ప్రజా ఉపసంఘం అట్టి కార్యములు ఎవరు చేసినా వారికి సహాయం చేయునని అధ్యక్షులు చెప్పిరి.

కమిటి అధ్యక్షులు కె. భాష్యం, సర్ ఎస్. గోపాలస్వామయ్యంగారు, రుక్మిణి లక్ష్మీపతి, సరస్వతి పాండురంగం, కె. వెంకటస్వామినాయుడు, పి. సుబ్బరాయను, ఎ. ఎం. అళ్లపిచ్చయ్య, ఎస్. కృష్ణమూర్తి, ఎం. ఆర్. వెంకటరామను, బి. ఎస్. శర్మ, ఎస్. కె. సుందరం, జి. రంగస్వామినాయుడు, వి. భాష్యంఅయ్యంగారు, సామి వెంకటాచలం చెట్టిగార్లు సభ్యులు, పి. త్రినివాసరావు, టి. జి. లక్ష్మణస్వామి మొదలైనారు కన్వీనర్లు.

కుటుంబాల నిర్వచనం

మదరాసు, అక్టోబరు 14:— ప్రభుత్వ ప్రకటన:— 1942 ఆగస్టు శాసనోల్లంఘనం సందర్భమున నిర్బంధింపబడినవారిని సెలవోసారి వారిబంధువులు చూచుటకవకాశం ఒసంగబడునని 8-9-43 తేదీన ప్రకటించబడెను. కుటుంబం అంటే ఎవరో అని సందేహాలు కలుగుచున్నందున ప్రభుత్వంవారు యిట్లు స్పష్టపరచుచున్నారు.

భార్య లేక భర్త తండ్రి తల్లి సోదరుడు సోదరి, కుమారుడు, కుమార్తె, వారిభార్య లేక భర్త, మేనత్త మేనమామ లేక వారిబిడ్డలు మాతాపితామహులు, మనుమలు, కుటుంబంలో చెందినవారనుకూరు. అట్టివారు దర్శనానికి పైదీవున్న దరఖాస్తులు జెయిలు సూపరెంటుకు పంపుకోవలెను. వీరుగాక యితర బంధువులు దరఖాస్తులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపాలి. 12 సంవత్సరములు పైబడినవారు మినహాయించి యితరులు ముస్తాకిమించి అనుమతించబడరు. కొలండరునెలలో ఎప్పుడైన ఒకసారి చూడవచ్చును. ఒకసారి చూసేక తిరిగి చూడడానికి 30 రోజులు గడవాలను నియమం లేదు.

ఆనంద్ బ్రదర్సు

మద్రాసు - బొంబాయి - బెంగుళూరు

సంతోషపూర్వముగ తెలియజేయున

దేమనగా వారి బెజవాడ ఆఫీసు

9-10-1943 తేదీనుండి ప్రారంభించి

పనిచేయుచున్నది.

ఇండియా గవర్నమెంటు టెక్నికల్ ట్రెయినింగు స్కీము

యుద్ధమున్నంతకాలము, యుద్ధానంతరము, విద్యావంతులగు యువకులు, నిరుద్యోగసమస్యాపరిష్కార మొనర్చుకొనుటకు అమూల్యమైన అవకాశం.

దిగువనాటికి ట్రెయినింగు పొందుటకు అభ్యర్థులవద్దనుంచి దరఖాస్తులు కోరబడుచున్నవి: (1) మెకానికల్ డ్రాఫ్స్‌మెన్, సర్వేయర్లు. (2) ఇన్‌స్ట్రుమెంటు మెకానిక్కులు. (3) ఎలక్ట్రిషియన్లు. (4) ఎలక్ట్రికల్ ఫిట్టర్లు, ఇంజను ఆర్టిఫైసర్లు, ఇంజను డ్రైవర్లు, (వి. సి. & స్టీం) ఫిట్టర్లు, గ్రయిండర్లు, మెషినిస్టులు, పాట్రన్ మేకర్లు, టర్నర్లు, వెల్డర్లు. (5) కమ్మరులు, బాయిలర్ మేకర్లు, వడ్రంగులు, లైన్స్‌మెన్, తాపీపనివారు, మూల్డర్లు, కంచెపనివారు, రివెటర్లు, రోలర్ డ్రైవర్లు, టిన్ను, రాగిపనివారు, మెత్తనుచేసేవారు, వల్కనిస్టులు, వైర్‌మెన్.

వయస్సు:—17 సం॥ నుంచి 40 సం॥లోపు.

శరీరపుష్టవము:— 5 అ॥ ఎత్తు, 105 పౌ॥ తూకం, ఛాతీ పెంచినప్పుడు 2 అం॥ పెరుగునదలతోసహా 32 అం॥

కనీసపు విద్యాయోగ్యత:—(1) మెట్రిక్యులేషను లేక ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసయి, కాలేజికోర్సుకుగాని, పబ్లికు సర్వీసుకుగాని అర్హత గల్గియుండవలెను. (2) మెట్రిక్యులేషను లేక ఎస్. ఎస్. ఎల్. సి. వరకు చదివియుండవలెను. (3) నాల్గు లేక అయిదవఫారము. (4) ఇంగ్లీషులో సాధారణజ్ఞానము కలిగియుండి, ఇంగ్లీషు అంకెలతో లెఖ్ఖలునేయు జాలియుండవలెను. (5) తమ స్వంతభాషలో బాగా భాషాజ్ఞానంకలిగియుండి, అంకెలు చదువుట, వ్రాయుట, నేర్చియుండవలెను.

స్టయిఫెండులు:— (1) నెలకు రు. 45/-: ఇంప్రూవర్లు రు. 66-10-0 లు, ఉచితముగా రేషనులు. (2) నెలకు రు. 21-10-0 లు ఉచితముగా రేషనులు. నెలకు రు. 47-14-0 లు, మంచిపనివాడు కాగలడని సర్టిఫై చేయబడినచో రెండవ మాసమునుంచి ఉచితముగా రేషనులు. (3) (4) (5) మద్రాసుపట్టణములో నెలకు రు. 25/-లు, ఇతరచోట్ల నెలకు రు. 24/-లు, ఇంప్రూవర్లకు నెలకు రు. 32-14-0 లు లేక రు. 31-10-0 లు, పనులనుబట్టి ఉచితముగా రేషనులు.

మద్రాసుపట్టణములోను చుట్టుప్రక్కలను నున్న అభ్యర్థులు, నేషనల్ సర్వీసు లేబరు ట్రిబ్యునల్ చైర్మనుగారికి స్వయంగానున్నూ జిల్లాలలోవున్నవారు జిల్లాసెలెక్షను కమిటీల ఛైర్మనులకున్నూ, తిరువాన్కూరులో నున్నవారు ట్రివేండ్రం, ఇంజనీరింగు కాలేజీప్రిన్సిపాల్ గారికినీ, కొచ్చిన్‌లో నున్నవారు ట్రిచూరు ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డైరెక్టరుగారికిని మైసూరులో వున్నవారు బెంగుళూరు ఇంజనీరింగు కాలేజి ప్రిన్సిపాల్ గారికినీ దరఖాస్తు చేసుకొనవలెను.

వి. రామకృష్ణ,

చైర్మన్, నేషనల్ సర్వీసు లేబర్ ట్రిబ్యునల్, మద్రాసు.

వెలవని గ్యారంటీరంగునూలు

యే నెంబరుకైనా మాకు వ్రాయుడు

ఏ. ఆర్. పి. సారథి,

రాంనాడ్ రోడు - - - మధుర.

ప్రకటన

ప్రస్తుత కాలపరిస్థితుల ననుసరించి బంగారము, వెండి, పాదరసము, మొదలగు సరుకుల ధరలు విపరీతముగ పెరుగుటవలన 1943 సం॥ రం అక్టోబరు 1-వ తేదీనుండి కొన్ని ఔషధములకు ధరలు హెచ్చుచేయ బడినవి. ఈ సంగతి మా కాతాదారులు గమనించ కోరుచున్నాము.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము,

చింతలూరు, ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా.

ప్రకటన

ప్రజలకు యిందుమూలమున తెలియపరచున దేమనగా, తిరుమలై గ్రామములో కలరా వ్యాధి వ్యాపించియున్నందున, తిరుమలై కొండలకు పోవు యాత్రీకులు ముందుగానే టీకాలను వేయించు కొనవలెనని హెచ్చరించుచున్నాము.

తిరుమలై తిరుపతి దేవస్థానముల ఆఫీసు, తిరుపతి. } (సం.) బి. వి. శ్రీహరిరావు, బి.ఏ., బి.ఎల్. కమీషనరు.

దాని ఖరీదుకు వంద రెట్లెక్కువ విలువగలది!

రీగల్ వండర్ స్టోన్

సాటిలేని బ్లేడు షార్పెనర్!

వి. కె. డి ఎస్, జయసూర్య, గనపాల సంస్థానం, యతియంతోట (సింహళం) యిట్లా వ్రాస్తున్నారు:—

"మీ రీగల్ వండర్ స్టోన్, బ్లేడులకు పదునుపెట్టుకొనుటకు వాడితిని. బ్లేడులు దొరకటమే కష్టంగావున్న ఈ సమయంలో అది దాని ఖరీదుకు వంద రెట్లెక్కువ విలువ గలదని గ్రహించితిని. కాబట్టి మీ వండర్ స్టోనును నామిత్రులకు సిఫార్సుచేయటానికి నాకుఖండేహ మేమియూలేదు. ఇంకా రెండురాళ్లకు యిందుతో డబ్బునుపంపుచుంటిని. వాటిని ఈ దిగువ రెండు అడ్రసులకు పంపవలెను. (సం.) జయసూర్య.

2¼" చిన్నరాయి 1 కి రూ. 0-8-0 3" పెద్దరాయి 1 కి రూ. 1-0-0

(3 రాళ్లవరకు పోస్టేజి రు 0-8-0లు అధికం)

మంగలికత్తుల రీగల్ వండర్ స్టోను (4" × 1½") 1 కి రూ. 1-8-0 (పోస్టేజిఅధికం)

REGAL AGENCIES, P. B. No. 3, VELLORE.

★ జీవిత బీమాకు ★

బాంబే మ్యూచుయల్

లైఫ్ అష్యూరెన్స్ సొసైటీ లిమిటెడ్

బాంబే మ్యూచుయల్ బిల్డింగ్స్,

హార్నబీరోడ్ బొంబాయి.

N 139

ఇండియాలో పురాతన బీమా సంస్థ

చీఫ్ యేజంట్లు: ఎస్. వీ. రామస్వామి అండ్ బ్రదర్సు, బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్స్ సొసైటీ లిమిటెడ్., సేలం.



'పి ఎస్ జి' వైస్‌లు

నూతనముగా తయారు చేయబడినవి. ఎక్కువ కాలము సంతృప్తికరముగ పనిచేయును. తక్కువధరలలో ఎక్కువ నాణ్యమైన రకము.

ధరలక్కు వ్రాసి తెలిసికొనుడు:—

పి. ఎస్. జి. అండ్ సన్సు ఘారిటి యిండస్ట్రియల్ యిస్టేట్ ట్యూట్, కోయంబత్తూరు.

నవయౌవనము

వీర్యవృద్ధికి ఎ. పి. యాకృతి శ్రేష్ఠమైన మందు. తేజస్వంతులైన పుంసత్వము నిచ్చి, క్షీణించిన దరకులను పటుత్వము చేకూర్చి ఎల్లరకును దాంపత్య జీవనముయొక్క ఆనందమును కలుగ జేయును. వెల రిసా రు. 10/- మదనమంజరీఫార్మసీ, 184, సైదాపాటబారు, మద్రాసు వెలవాడ:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు, వాల్టాయోడ్డు. కాకినాడ:—లక్ష్మీనారాయణ అండ్ కో. రాజమండ్రి: ఈశ్వరదాసు అండ్ కో., మెయిన్‌రోడ్డు. పాలకొల్లు:—బాంబే ప్రేడింగు కంపెని.

సులభమార్గము దగ్గు, ఆయాసము నివారించుకొనుటకు



అన్నిచోట్ల దొరకును.

క్షీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

మీ కేశాలను కాపాడుకునే సాధనము

మీ కేశాలను కాపాడుకునే సాధనం మీ చేతుల్లోనే వున్నది...అది ఎంతో సులభం, మీ కేశ సౌందర్యాన్ని కాపాడుకొనేటందుకు యెంతో సహాయకారిగా నుండును.

... ఒక్క సీసా

కామినియా నూనె (రిజిస్టర్డు)

అంతపని చేస్తుంది...మరపునకురాదు...దాని అపూర్వమైన సువాసన దాని పేరు వలెనే మనోహరంగా వుంటుంది. ఉచిత శాంపిలుకరు 0-0-9 స్టాంపులు పంపుకొనుడు. ప్రతి సోట అమ్మబడును. సోల్ యేజంట్లు:

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,

బొంబాయి, 2. No. B



కొన్నిరకాల టీలు మంచి రుచినికలిగి వుంటవి. కాని రసద్రవాన్ని యియ్యవు; మరికొన్ని టీనికి వ్యతిరేకం. అనుభవజ్ఞుడైన తయారికవల్ల నరసూస్ టీ. అనుపమానమైన అదనిని యెక్కువ రసద్రవమును.—రెంటినీ ప్రసాదిస్తుంది.

త్వరలోనే కలకత్తా, బొంబాయి, ఢిల్లీ, రంగూన్, కొలంబోలలో బ్రాంచీలు స్థాపింపబడును.

మిగత వివరములకు మెయిల్ ఆర్డరులకు దిగువ అడ్రసుకు వ్రాయుడు.

నరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ

ఫాక్టరీలు: మదరాసు: సేలం.

MNTK.12

శ్రీ జనమంచి శేషాద్రి శర్మగారు

కడపలో షష్టిపూర్త్యుత్సవము

(మా విలేఖరులవద్దనుండి)

కడప, అక్టోబరు 12:—కళాప్రపూర్ణ శ్రీ జనమంచి శేషాద్రిశర్మగారి షష్టిపూర్త్యుత్సవము ఈ నెల 12 వ తేదీన కడప రిటైర్డుజడ్జి గారైన దివాన్ బహదూర్ తాడిమర్రి భుజంగరావుగారి అధ్యక్షతక్రింద అతివైభవముగా జరుపబడెను. ఉదయము ఆయుష్య హోమమైనపిదప సాయంకాలము ఒకగొప్ప బహిరంగసభ ఏర్పాటుచేయబడెను. ఆంధ్రదేశములోని వివిధ ప్రదేశములనుండి శ్రీ శేషాద్రి శర్మగారిని అభినందించుచూ తంతి వార్తలు పంపబడెను.

షష్టి పూర్త్యుత్సవ నిర్వాహకవర్గ అధ్యక్షులగు రా॥ బి॥ విహారి సిచ్చయ్యపంతులు గారును, అధ్యక్షులు విద్వాన్ జనమంచి వెంకటసుబ్రహ్మణ్య శర్మగారును తదితర పండితవర్యులును శ్రీ శర్మగారి భాషాసేవయు, పాండిత్యశక్తియు, నైతిక ప్రవర్తనమును గూర్చి ఉపన్యాసములు గావించిరి

జీవితసంగ్రహము

శ్రీ శేషాద్రి శర్మగారు సామాన్య బ్రాహ్మణకుటుంబములో నెల్లూరు మండలమున కలువాయి గ్రామమున 1882 సంవత్సరములో జన్మించి, బాల్యములోనే ఈ కడప మండలములోనే గల వేంకటరామాపురమునకు వచ్చి చేరిరి.

1907 సంవత్సరము మొదలు 37 సంవత్సరములు కడప పురపాలకోన్నత పాఠశాలలో ప్రధానాంధ్రోపాధ్యాయులుగ నుండిరి. ఈ కాలములోనే అవకాశము లభించినపుడెల్ల గ్రంథరచనయందు కాలము గడుపుచూ స్కాంద పురాణాంతర్గతమగు హాలాస్య మహాత్మ్యము; ఆంధ్ర లలితోపాఖ్యానము; ఆంధ్రబ్రహ్మాండ పురాణము; నిర్వచన ఆంధ్రశ్రీమద్రామాయణము; బ్రహ్మపురాణము; కాశీఖండము; తాండవకృష్ణ భాగవతము గీర్వాణభాషనుండి తెనిగించి, హనుమద్విజయము; సర్వమంగళాపరిణయము; కవివిలాసమను కావ్యములను రచియించిరి. ఇంత మాత్రమే కాక 15గద్య కావ్యములు; 3 దృశ్యకావ్యములను గూడ రచియించిరి.

శ్రీ భుజంగరావుగారు శ్రీ శర్మగారికి రు 116 లు ఒసగి గౌరవించిరి:—కళాప్రపూర్ణ శేషాద్రిశర్మగారు సందర్భానుకూలముగా ప్రత్యుత్తరమొసగి పాదులయెడల వారికిగల కృతజ్ఞతను వెలిబుచ్చిరి:—

అఖిలభారత గ్రంథాలయ సంఘము

బెజవాడ, అక్టోబరు 12:—పై సంఘ సభ్యుల సమావేశము శ్రీ ఎం. శ్రీరామమూర్తి గారి అధ్యక్షతను జరిగినది. ఈ దిగువవారు నూతన కార్యవర్గ సభ్యులుగ ఎన్నుకోబడిరి:-

అధ్యక్షులు: శ్రీ వంగల శివరాంగారు, కార్యవర్గ అధ్యక్షులు: గా. వి. రామదాసు పంతులుగారు, ఉపాధ్యక్షులు: శ్రీ సచ్చిదానంద సింహాసుమార మణీంద్రదేవరాయి, ఎస్. సి. కేల్కాడు, కె ఎస్. వెంకటరమణి, పి. వి. రంగనాథఅయ్యరు, ఎ. ఆర్. వైద్య, బి. దాస్‌గార్లు, ప్రధాన కార్యదర్శి. శ్రీ అయ్యంకి వేంకట రమణయ్యగారు, సంయుక్త కార్యదర్శులు, దాసుత్రి విక్రమరావు, నరసింహదేవర సత్యనారాయణ, మల్లెల శ్రీరామమూర్తి, పేపమళ్ల రామచంద్రరావుగార్లు, ఇంక పలువురు ప్రముఖులు సహాయ కార్యదర్శులుగను కార్యవర్గ సభ్యులుగను ఎన్నుకోబడిరి.

బాపట్ల తాలూకా గ్రంథాలయ కార్యవర్గ సభ

బాపట్లపాలెం, అక్టోబరు 10:— బాపట్ల తాలూకా గ్రంథాలయ కార్యవర్గ సభ శ్రీ ఊటుకూరు జయరామదాసుగారి అధ్యక్షతక్రింద స్థానిక "శ్రీ సరస్వతీ నిలయము" వద్దజరిగెను. కార్యదర్శి టి. వి. శివయ్యగారు రిపోర్టు చదివిరి. గ్రంథాలయ స్థాపకులు శ్రీ రంగాచర్యుల శేషగిరిరావుగారు గ్రంథాలయములు "సార్వజనీనములగు పెట్లు" అను విషయము గూర్చి ఉపన్యసించిరి. గ్రామములలో సామాన్యముగా గ్రంథాలయములు కూడ లిప్రాంతములు అయివున్నందున ఎక్కువ విద్యాప్రచారము వాటిద్వారా చేయుటకు గ్రంథాలయములకు రేడియో రిసీవరులను ఇప్పించవలసిదిగా ప్రభుత్వము వారిని కోరుచు ఒక తీర్మానము గావింపబడెను.

కర్నూలు బెంచికోర్టు

కర్నూలు, అక్టోబరు 13:— కర్నూలు బెంచికోర్టుకు గతనెల 28 వ తేది ప్రభుత్వము వారు శ్రీమతి యస్. పార్వతిబాయి, సారాపురం శంకరయ్య యం, ఏ. జనాబు ఖాజా మియ్యాగార్లను రెండు సంవత్సరములకు సభ్యులుగా నియమించిరి. యింతవరకు సభ్యులుగా నున్న ఉప్పిని పెద్దనాగప్ప, డబ్ల్యు. నరసింహులు, కే. వి. రమణరావుగారు ఈ సంవత్సర ఆఖరువరకు సభ్యులుగా నుందురు. యిందులో నున్న శ్రీ కే. వి. రమణరావు గారిని అధ్యక్షులుగా నియమించిరి.

ధాన్యాదుల ధరలు కంట్రోలు చేయరాదు

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ఏజంట్ల తీర్మానం

(మా విలేఖరుల వద్దనుండి)

తెనాలి, అక్టోబరు 12.—ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ఏజంటు శ్రీ నన్నపనేని సుబ్బయ్యగారి అధ్యక్షతను 10, 11 తేదీల్లలో తెనాలి కో ఆపరేటివ్ సేల్ సొసైటి భవనంలో జిల్లా రైతుసంఘ ఏజంట్లు ప్రచారకుల సమావేశం జరిగినది. నెల్లూరు, చిత్తూరు, కృష్ణా, గుంటూరు జిల్లాలనుండి ప్రతినిధులు ఎక్కువమంది సమావేశమునకరుదెంచిరి. ప్రస్తుతం రాయలసీమ బెంగాలు ప్రాంతాలలోనున్న క్షామ పరిస్థితులు ధాన్యాదుల ధరల కంట్రోలు వగైరా విషయములపై చర్చలు సాగించిరి.

క్రిందటి సంవత్సరంలో సంభవించిన రాజకీయ పరిస్థితులవల్ల సస్పెండు చేయబడిన రైతుసంఘ కాన్‌స్టిట్యూషను రివైర్ చేయవలసినదిగా రాష్ట్ర రైతుసంఘ ఏజంటుగారిని కార్యవర్గమును కోరిరి. రైతులను గోలుచేయు అన్ని వస్తువుల ధరలను ధాన్యాదుల ధరలకు అనుగుణ్యంగా కంట్రోలు చేయువరకు ధాన్యాదుల ధరలు కంట్రోలు చేయరాదనియు ఇందుకు వ్యతిరిక్తముగా ధాన్యంధర కంట్రోలుచేయుచో రైతులకు విపరీతనష్టము కల్గుననియు ఒక తీర్మానం గావింపబడెను.

రాజమహేంద్రవరం మునిసిపలు ఎన్నికలు

రాజమహేంద్రవరం, అక్టోబరు 12:— 22 వ వార్డు జై-ఎలక్షనులో నిన్న ఎన్నిక జరిగెను. నేడు వోట్లు లెక్కింపబడెను. శ్రీ మొక్కా నీరాజుగారికి 268 వోట్లు, శ్రీ ఆచంట పేరాజు శర్మగారికి 211 వోట్లు వచ్చెను. శ్రీ వీరాజుగారు ఎన్నుకొనబడినట్లు ప్రకటింపబడెను.

వెరోలువై విడుదల

పూనాసేట, అక్టోబరు 9:— దేశరక్షణ నిబంధనల క్రింద పేలూరు కారాగారమునందున్న పుంచబడియుండిన శ్రీ కట్టి శ్రీనివాసాచార్యులు 15 రోజుల పెరోలు పైనను శ్రీ కోరిశెట్టి జంబణ్ణ ఒకనెల పెరోలు పైనను విడుదలయై మొన్నటిదినము యిచ్చటికి వచ్చినారు.

ఉద్యోగుల మార్పులు

చెన్నపురి, అక్టోబరు 14:— డా॥ వి. ఎస్. జెనిగాలుగారు అనంతపూరు జిల్లాపర్జనగ నియమింపబడిరి.

జి. కృష్ణమూర్తిగారు జిల్లా విద్యాశాఖాధికారి సెప్టెంబరు 6 నుండి 2 నెలల 5 రోజులు సెలవొసంగబడిరి.

రా. సా. వి. హనుమంతరావునాయుడుగారు పడమటి గోదావరి కలక్టరువద్ద పెన్షనలు అసిస్టెంటుగ నియమింపబడిరి.

కావలెను

నెల్లూరు వేద సంస్కృతకళాశాలయందు సాహిత్యవిద్యాప్రవీణ B.O.L. లేక P. O. L. పరీక్షలయందుత్తీర్ణులై పాఠప్రవచనమునందు అనుభవము గల పండితులొక రపేక్షితము. ప్రారంభజీతము 30-0-0 రూప్యములు. దరఖాస్తులను వెంటనే పంపవలెను.

సంస్కృతకళాశాల నెల్లూరు 12-10-43 | గా. హనుమచ్ఛాస్త్రి, ప్రిన్సిపాల్.

భూముల వేలము

శ్రీ వుయ్యూరు ఎస్టేటులో చేరిన ఈ దిగువ గ్రామములోని బంజరు భూములు చిన్న లాట్లుక్రింద నిడగొట్టించి ఆహార పదార్థముల పంటలు అభివృద్ధి చేయించు వుద్దేశ్యముతో శిరాయితీ హక్కుపై దిగువ తేదీలలో నీలూరులో, పెద్దవంతెన దిగువనున్న ఎస్టేటు తాత్కాలిక ఆఫీసులో పబ్లిసుగా వేలం వేయించబడును ఇందుకు సంబంధించిన వివరములు ఈ దిగువ అడ్రస్సుగల వారివలన తెలుసుకొనవలెను.

బలివె విజయరాయి అల్లిపీడు	ది 26—10—43 సం॥
శింగనూడెం చిన్నంపేట మడిచెర్ల	ది 22—11—43 సం॥
కానుమోలు, గన్నవరం తాలూకా కృష్ణాజిల్లా.	కోటగిరి కొండలరావు, స్పెషల్ ఆఫీసరు వుయ్యూరు ఎస్టేటు.

"లివర్‌టెన్"

పిల్లల కడుపులో పలూరాదు

R.

మీ కుటుంబములో అధికముగా యెవ్వరైనా మీతో ఖాయముగా వుండటానికి వచ్చినట్లయితే అసిస్టెంటు రేషనింగు ఆఫీసరుగారికి తెలియజేసుకొనుడు.

కామాగ్నిరసాయనం

మూత్రముతో పోయెడి శుక్లమును నిలిపి పలుచబడిన వీర్యమును గట్టిపరచి రక్తశుద్ధి, కండపుష్టి, నరములబిగి, వీర్యవృద్ధి, రతిదారుఢ్యము కలిగించును. సీసా 1-కి రు 3/-పోస్టేజితో. పి. ఆర్. మెడికల్ హాల్, రామచంద్రపురం తూ॥గో॥

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుపడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

స్వస్తిక్ 777 వాషింగు సోప్పు

స్వస్తిక్ ఆయిల్ మిల్సు. బొంబాయి 15.

గర్భాశయవ్యాధులకు

సేవంతి

పేరుపొందినవరసాయనము

ఏజంట్లు

తడవర్తి వెంకటరత్నం బ్రదర్సు, భీమవరం.

సరియగు మార్గమున పండ్లను, నోటిని శుభ్రపరుచు కొనకుండుటకు కారణము లేదు!



మీయొక్క నోటిని పండ్లను తోముటకు ఇది సరియగు మార్గము

కూడదు: పండ్లపై గీరలు పడునట్టిగాని బాగుగా ప్యాక్ చేయని చూర్ణములనుగాని సువాసనలేని వస్తువులనుగాని ఉపయోగించ కూడదు. ఇందులో ఏ ఒకటియైనను హాని గలిగించును.

మంచిది: క్రిమి నాశనశక్తి గల గిబ్స్ డెంటిఫ్రిస్ మిక్కిలి శ్రేష్టము. అది మృదువుగా శ్రద్ధపరచును. ఆరోగ్యశాస్త్రము ననుసరించి అందమైన పెట్టెలో ప్యాక్ చేయబడి యున్నది. గిబ్స్ డెంటిఫ్రిస్ పండ్లను తెల్లగాను, ఆరోగ్యముగాను వుంచును.

ఖర్చు అధికము కాదు

డబ్బు అధికముగా ఖర్చుచేయక గిబ్స్ డెంటిఫ్రిస్ వాడవచ్చును. 500 సారులు నోటిని పండ్లను శుభ్రపరచగల గిబ్స్ డెంటిఫ్రిస్ అందమైన పెట్టెలో యున్నది. ప్రతి దినము గిబ్స్ డెంటిఫ్రిస్ ఉపయోగింపుడు నెలకు మీకు ఒక అణా మాత్రమే ఖర్చు.

GD-10-111 TL D. & W. GIBBS LTD., LONDON, ENGLAND

ఆరోగ్యమందిరము

సర్కారుమైదానం-గవర్నరుపేట, బెజవాడ.

ఈ యుద్ధము ముగిసేవరకు, ఇచ్చట మేము చికిత్సాలయము తెరచియున్నాము డాక్టరు ఆనంద శ్రీపతి, బి. ఎ. యం. బి. సి. యం. భిషగ్రత్నగారు ఇచ్చట చికిత్స చేయుదురు. రోగులు నివశించుటకు చక్కని సదుపాయములు గలవు.

ఆంధ్ర ఆయుర్వేద ఫార్మసీ లిమిటెడ్. 43, హారిస్ రోడ్డు, మౌంట్ రోడ్డు, మద్రాసు.

మలోలినా

మలేరియా, కాలఆజార్, అప్పుడప్పుడు వచ్చు పురాణజ్వరము లివర్, స్ప్లీను ఉబ్బరము, కామెర్లు వగైరాలకు దివ్యమైన ఔషధం. క్వినైన్ వలె దీనివల్ల దుర్గుణములు కలుగవు. జ్వరాన్ని, జ్వర లక్షణాలను త్వరలో పోగొట్టును. మలేరియాజ్వర పీడితులను గర్భిణి స్త్రీలు కూడ వాడవచ్చును.

RAYMANN LABORATORIES, Post Box No. 12210 Calcutta.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ, తేణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

పురుషులకు సౌందర్యమును వెంట్రుకలవారి

ధీరవర్ధని

తిరిగి నున్నగా శేషమును అట్టి వెంట్రుకలవారికును

ఆయుర్వేద నిలయము, బెజవాడ

Edited Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.